# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 జనవరి 28, 2015

వరంగల్‌కు గ్రేటర్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సచివాలయంలో బుధవారం మున్సిపల్ కార్యదర్శి ఎంజీ.గోపాల్, మున్సిపల్ శాఖ కమీషనర్ బి. జనార్ధన్‌రెడ్డి తదితరులతో సమీక్ష నిర్వహించారు. వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలతో కూడిన వరంగల్ నగరం తెలంగాణలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని ముఖ్యమంత్రి అన్నారు. పారిశ్రామిక రంగంలో, విద్యా రంగంలో రాష్ట్ర రాజధానికి ధీటుగా వరంగల్‌ను తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఉద్దేశమని చెప్పారు. వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్లో కొద్ది కాలం క్రితమే 42 గ్రామ పంచాయతీలు కూడా కలవడంతో నగరం బాగా విస్తరించిందని, నగర జనాభా దాదాపు 10 లక్షలకు చేరువయ్యిందని చెప్పారు. చారిత్రకంగా, పర్యాటక పరంగా వరంగల్‌కు ఉన్న ప్రత్యేకతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్‌కు గ్రేటర్ హోదా కల్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ తరువాత గ్రేటర్ హోదా కలిగిన రెండవ నగరం వరంగల్.

---

సిపిఆర్ఓ టు సిఎం